01ATP11F_01ATP11F.qxd 11-08-2024 PM 10:28 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 12 ఆగష్టు 2024 పేజీలు : 04


# సాధ్యమైనంత త్వరగా తుంగభద్ర జలాశయం గేటు పునరుద్ధరణ

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన అన్ని చర్యలు

-డ్యామ్ వద్ద ప్రత్యామ్నాయంగా, అత్యవసరంగా గేట్లను తయారు చేసుకొని నీటిని నిలిపేందుకు ప్రణాళికలు

-తుంగభద్ర జలాశయం గేటు కొట్టుకుపోవడాన్ని అత్యంత బాధాకరమైన అంశంగా పరిగణిస్తున్నాం

-ఆందోళనకు గురికావొద్దు..అన్ని మార్గాలు అన్వేషించి డ్యామ్ నుంచి నీరు వృధా కాకుండా అపే ప్రయత్నం

-స్టాప్ లాగ్ గేట్ అలైన్‌మెంట్ డిజైన్ లేకపోవడం రాయలసీమ వాసులకు నష్టం కలిగించే అంశం

-ఢిల్లీ నుండి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



విలేఖరులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త

సాధ్యమైనంత త్వరలోనే తుంగభద్ర జలాశయం గేటును పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం న్యూఢిల్లీ నుంచి తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోయిన విషయం, ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలపై ఏవీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కార్నటకలోని హోస్పేట్‌వద్ద ఉన్న తుంగభ ద్ర జలాశయం గేటు కొట్టుకుపోయిన విషయం తెల్లవారుజామున తెలిసిన వెంటనే రాష్ట్ర ఉన్నతాధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత తుంగభద్ర జలాశయం అధికారులతో మాట్లాడి ఏం జరిగింది అనేది తెలుసుకున్నామన్నారు. తెల్లవారుజామున జలాశయం గేటు కొట్టుకుపోవడం, దాని నుంచి పెద్ద ఎత్తున నీరు వృధాగా నదిలోకి పోవడం జరుగుతోందన్నారు. అనంతపురం, కర్నూల్ జిల్లాలకు తుంగభద్ర జలాశయం గుండెకాయలాంటిదని ఈ జలాశయంను నమ్ముకొని లక్షలాది మంది రైతులు వివిధ పంటలు వేసిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత త్వరలోనే జలాశయం గేటును పునరుద్ధరించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. తుంగభద్ర జలాశయం పురాతనమైనది కావడంతో అక్కడ స్టాప్ లాగ్ గేట్ అలైన్‌మెంట్ డిజైన్ లేకపోవడం మనకు నష్టం కలిగించే అ ంశమని మంత్రి పయ్యావుల అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులు వచ్చి గేట్లు కొట్టుకుపోయినపుడు ప్రత్యామ్నాయంగా ఇంకొక గేటును దించుకునే అవకాశం కొత్తగా వచ్చే జలాశయాల్లో డిజైన్ చేస్తున్నారని అలాంటి అవకాశం తుంగభద్ర జలాశయంలో లేకపోవడంవల్ల నీరు వృధాగా పోతోందన్నారు. తుంగభద్ర జలాశయంలో పరిపూర్ణమైన అవగాహన కలిగిన వ్యక్తులు, సుదర్ఘీమైన అనుభవం ఉండి రిటైర్డ్ అయిన గన్నయ్యనాయుడు, ఇతర వ్యక్తులను సంప్రదించడం జరిగిందని, తుంగభద్ర జలాశయం వద్ద ప్రత్యామ్నాయంగా అత్యవసరంగా గేట్లను తయారు చేసుకొని తాత్కాలికంగా నీటిని నిలిపేందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు అన్ని ప్రణాళికలను సిద్ధం చేయడం జరుగుతోందన్నారు. ఇంకా ఏమైనా ప్రత్యామ్నాయాలు ఉన్నాయా, రబ్బర్ డ్యామ్‌ను తీసుకువచ్చి వెంటనే అడ్డం పెట్టవచ్చా, ఇలాంటి ప్రత్యామ్నాయాలపై ఉన్నతాధికారులు విజయవాడలో పనిచేస్తున్నారన్నారు. ఇది అత్యంత బాధాకరమైన అంశమని, రాయలసీమ వాసిగా ఉదయాన్నే జలాశయం గేటు కొట్టుకుపోయిందనే వార్త విన్న వెంటనే ఎంతో ఆందోళనకు గురికావడం జరిగిందన్నారు. ఇది జలాశయాన్ని నమ్ముకున్న లక్షలాది మంది రైతుల జీవితాలకు సంబంధించినదని, ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఈ విషయమై దృష్టి పెట్టిందన్నారు. తుంగభద్ర జలాశయం బోర్డు అధికారులు దీనిని చేపట్టాల్సి ఉందని వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. దాని ప్రకారం ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యాయని తప్పకుండా ఎన్ని మార్గాలున్నాయో అన్ని మార్గాలను అన్వేషించి ప్రభుత్వం జలాశయం నుంచి నీటి వృధా కాకుండా ఆపే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎవరూ ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ప్రభుత్వం జలాశయం గేటును పునరుద్ధరించే పనిలో ఉందని మంత్రి పయ్యావుల కేశవ్ భరోసా ఇచ్చారు.

## తుంగభద్ర డ్యాంలో కొట్టుకుపోయిన 19వ నెంబర్ గేటు

- నీటిని అడ్డుకునేందుకు అధికారుల విశ్వప్రయత్నాలు....
- తుంగభద్ర 19వ గేటును పరిశీలించిన కర్ణాటక డిప్యూటి సీఎం, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ...
- 60టిఎంసిల నీరు వృథాగా పోవడం చాలా బాధాకరం....
- రాష్ట్ర ముఖ్యమంత్రి అప్రమత్తమై మరమ్మత్తులకు నిధులు అందించాలని మంత్రులకు ఆదేశాలు...
- ప్రవాహానికి అడ్డుకట్టవేసి రైతాంగాన్ని ఆదుకోవాలి....కాలవ



తుంగభద్ర జలాషయంను పరిశీలిస్తున్న కర్ణాటక డిప్యూటి సీఎం మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ



కొట్టుకుపోయిన 19వ గేటును పరిశీలిస్తున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, ఆగస్టు 11 ప్రభాతవార్త:

కర్ణాటక రాష్ట్రంలోని తుంగశభద్ర జలాషయంలో ప్రవాహం ఎక్కువై 19వ గేటు ఛైన్లు తెగిపోయి శనివారం రాత్రి గేటు కొట్టుకుపోవడంతో ఆదివారం కర్ణాటక డిప్యూటి సీఎం డికే.శివకుమార్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హుటాహుటిన తుంగభద్ర జలాషయంకు చేరుకొని 19వ గేటును పరిశీలించారు.

అనంతరం రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విలేఖర్లతో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, ఆంధ్రలోని నాలుగు జిల్లాలకు తాగు, సాగునీరు అందించే వరప్రసాదిని తుంగభద్ర రిజర్వాయరని, ఈ రిజర్వాయర్‌కు ఈ ఏడాది ముందుగానే నీరు వచ్చి జూలైలోనే డ్యాం నిండి, రైతుల్లో, ఈ ప్రాంతాల ప్రజలకు తీవ్రమైన ఆనందం కలిగించిందన్నారు. ఈ ఏడాది సాగు, తాగునీటికి ఇబ్బంది ఉండబోదని అందరూ సంతృప్తిగా ఉన్న సమయంలో 19వ గేటు శనివారం రాత్రి కొట్టుకుపోడం బాధాకరమన్నారు. దీంతో ఒక్క గేటు ద్వారా డ్యాంలో 30వేల క్యూసెక్కుల నీరు వృథాగా క్రిందకు పోతోందన్నారు. దీని ఒత్తిడిని తగ్గించడానికి మరిన్ని గేట్లు ఎత్తి దాదాపు 90వేల క్యూసెక్కుల నీటిని అధికారులు వదులుతున్నారన్నారు. కర్ణాటక డిప్యూటి సీఎం డికే.శివకుమార్ డ్యాంను పరిశీలించడానికి వచ్చారని వారితో కూడా మాట్లాడటం జరిగిందన్నారు. కనీసం 64టిఎంసిల నీటిని నిలుపుకోవాలని అధికారులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. లేకపోతే 50టిఎంసిల నీటి నిలువ పడిపోయే ప్రమాదం ఉందని, సగానికి పైగ దాదాపు 60టిఎంసిల నీటిని గేటు కొట్టుకుపోవడంతో వృథాగా నీటిని వదలాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నీరు వృథాగా పోవడం చాలా బాధాకరమని, దురదృష్టకరమని, ఆందోళన కరమన్నారు. రైతుల్లో ఆందోళన వ్యక్తమౌతోందని, సక్రమంగా ఆయకట్టుకు నీరు అందించేందుకు నీరు ఉన్నా దాదాపు 60టిఎంసిల నీటిని కోల్పోవాల్సిన పరిస్థితి వస్తోందన్న ఆవేదన నెలకొందన్నారు. సాధ్యమైనంత ఎక్కువ నీటిని నిలువ చేయడానికి ప్రయత్నించాలని డ్యాం అధికారులను విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. 60టిఎంసిల నీటిని వృథాగా క్రిందికి వదులు కోవాల్సిన పరిస్థితి చాలా బాధాకరమైన అంశమన్నారు.

తుంగభద్ర బోర్డు కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో నడుసుస్తోందని, ప్రతి సంవత్సరం చేసే తనిఖీల్లో భాగంగా ఈ సంవత్సరం తనిఖీ చేయాల్సి ఉండగా గేట్లకు ఉన్న ఛైన్లు సామర్థ్యం తక్కువగా ఉండి ఛైన్లు తెగిపోవడంతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు అనిపిస్తోందని, దీనిని నిపుణులు పరిశీలించి తేల్చాలన్నారు. అత్యంత కరువు పీడిత ప్రాంతాలైన కర్ణాటకలోని బళ్లారి, రాయచూరు, కొప్పల్, గదగ్, రాయలసీమలోని కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు తాగు, సాగునీరు అందిస్తున్న వరప్రసాదిని తుంగభద్ర డ్యాం అన్నారు. ఈ డ్యాంకు ఉపద్రవం రావడం, గేటు కొట్టుకుపోవడం ఆందోళన కరమన్నారు. కేంద్ర, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందిస్తున్నాయని, ఉదయం నుండే ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సంబంధిత అధికారులను, మంత్రులను జలవరుణ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుడిని, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లను అప్రమత్తం చేయడంతో పాటు తగిన సూచనలు ఇచ్చి వెంటనే గేట్లకు ఎంత డబ్బులు అవసరమైన వెనకాడకుండా నిధులు అందించి ప్రత్యామన గేట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారన్నారు. గేట్లను అమర్చడంలో నైపుణ్యమున్న





విలేఖర్లతో మాట్లాడుతున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ

కన్నయ్యనాయుడు పర్యావేక్షణలో 19వనెంబర్ గేటుకు నాలుగు అడుగులు, నాలుగు డుగుల గేట్లను అమర్చి నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిపై సమగ్రవిచారణ జరగాలని, మానవ తప్పిదమా కాదా అన్నది తేలాలని, ఇందుకు ఎవరైనా బాధ్యులైతే వారిని కఠినంగా శిక్షించంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రయత్యామ్నయ గేట్ల ఏర్పాటు చేసుకోవాలని సలహాలు అందించామన్నారు. కన్నయ్యనాయుడు ఆదివారం తెల్లవారుజామునే గేట్లకు సంబందించిన డిజైన్లను అందించడం జరిగిందని, కావున నిపుణుల సలహాలు తీసుకొని నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేయాలని, రైతాంగాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చరిత్రత్మక ప్రాధాన్యత రాతి విగ్రహాల గురించి తెలిస్తే పురావస్తుశాఖకు అప్పగించండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



పెయింటింగ్స్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 11 ప్రభాతవార్త

నగరంలోని ఆదిమూర్తినగర్‌లో వున్న రాష్ట్ర పురావస్తు, ప్రదర్శన శాలలశాఖ, పద్మశ్రీ కల్లూరి సుబ్బారావు జిల్లా పురావస్తున ప్రదర్శనశాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు డాక్టర్ బి.రజిత స్వాగతం పలికారు. అనంతరం మ్యూజియం ఆవరణలోని లాన్ ఏరియాలో ఏర్పాటు చేసిన వివిధ రకాలకు చెందిన రాతి విగ్రహాలను ప్రదర్శించారు. మొదటి అంతస్తులో చెక్క పీఠాలపై అద్భుతంగా ప్రదర్శించబడుతున్న చిన్నరాతి విగ్రహాలను, జైన తీర్థంకరుల విగ్రహాలను, ప్రాచీన, మధ్య, నవీన శిలాయుగాలకు చెందిన రాతి పనిముట్లను, రెండవ అంతస్తులోని నవీన, బృహత్ శిలా యుగాలకు చెందిన కుండలు, టెర్రకోట, సున్నపు బొమ్మలు, పురాతన ఇటుకలు, కాంస్యం ప్రతిమలు, చైనా పింగాణీ పాత్రలు, ఎనామిక్ వేర్, పురాతనప నాణెములు, మూడవ అంతస్తులోని దారు శిల్పాలు, ఆయుధాలు, ఆయుధసామాగ్రి, శాసన నకలలు, రాగి పలక శాసనములు, తాటి ఆకుల రాతప్రతులు, పెయింటింగ్స్‌ను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చరిత్ర సంపదను పరిరక్షించుకోవాలన్నారు. ఇందుకోసం జిల్లాలోని ప్రతి గ్రామ, మండల, మున్సిపల్ ఏరియాలు, పొలాలు, నది ప్రదేశాల్లో ఏవైనా చరిత్రత్మక ప్రాధాన్యత కలిగిన రాతి విగ్రహాలు, పనిముట్లు, వస్తువుల గురించి ఎవరికైనా తెలిసినట్లు అయితే వాటిని జిల్లా పురావస్తుశాఖకు సమాచారం అందించి వీలైతే వాటిని స్వచ్ఛంధంగా అప్పగించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఏవైనా సమాచారంనతెలిస్తే రాష్ట్ర, ప్రదర్శనశాల నెంబర్ 9154143137కు సమాచారం అందించాలన్నారు. భారతీయ పౌరులుగా మన బాధ్యతగా మన ప్రాచీన సంపద, ప్రాచీన కలల గురించి రాబోలు తరాల వారికి అందచేసిన వారమవుతామని తెలిపారు. మ్యూజికం యొక్క డిస్‌ప్లేలో కొన్ని మార్పులు, లైబ్రరీలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ వి.రజిత, టెక్నికల్ అసిస్టెంట్ మహేంద్రనాయుడు, టైపిస్ట్ గంగా, నరేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



మ్యూజియంలోని పింగాణీపాత్రలు, పురాతన ఆయుధాలను పరిశీలిస్తున్న కలెక్టర్

## తుంగభద్ర డ్యాం తెగిన 19వ క్రస్ట్ గేట్....

# అపారస్థాయిలో నీరు దిగువకు విడుదల

- 60 టీఎంసీల మేరకు నీటిని తగ్గిస్తేనే కొత్త క్రస్ట్ గేట్ ఏర్పాటుకు వీలు....
- రైతుల ఆందోళన.....

డి.సి.ఎం. డి.కె.శివకుమార్ పరిశీలన



తుంగభద్ర డ్యాంకు చెందిన 19వ గేట్ కొట్టుకుపోగా దిగువకు అపారస్థాయిలో నీరు వదిలినప్పటి దృశ్యం



19వ గేటు నుంచి 35 వేల క్యూసెక్కులకు పైగా నీరు వృథాగా పారుతున్న దృశ్యం

బళ్లారి, ఆగస్టు11, ప్రభాతవార్త

తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లలో 19వ గేటు శనివారం రాత్రి 11;30 గంటల సమయంలో హఠాత్తుగా తెగి కొట్టుకుపోవడంతో సదరు గేటు నుంచి అపారస్థాయిలో నీరు నదిలోకి వృథాగా పారుతున్నది. దీనిని గుర్తించిన డ్యాం సిబ్బంది అధికారులకు సమాచారమివ్వడంతో ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన జరిపారు. ముందు జాగ్రత్తగా డ్యాం మొత్తం 33 క్రస్ట్ గేట్ల నుంచి నీటిని వదిలే కార్యం చేపట్టారు. 19వ గేటుకు ఉన్న చైన్ లింక్ తెగడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో తుంగభద్ర నదిలో అపారస్థాయిలో డ్యాం నుంచి నీరు వదిలే పరిస్థితి తప్పలేదు. ఇప్పటికే సుమారు 60 వేల క్యూసెక్కుల దాకా దిగువకు నీరు డ్యాం నుంచి వదులుతున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో గ్రామాల ప్రజలకు కొప్పళ, బళ్లారి జిల్లాల అధికార యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డి.కె.శివకుమార్ బెంగళూరు నుంచి డ్యాంకు చేరుకున్నారు. 19వ గేటు ప్రాంతాన్ని పరిశీలించి డ్యాం అధికారులతో సమాచారం తెలుసుకున్నారు. టీబీ బోర్డు ఇంజనీర్లు, కాడా ఇంజనీర్లు నూతన గేటు అమర్చే విషయమై చర్చ జరిపారు. గేటు తయారు చేసేందుకు నారాయణ ఇంజనీరింగ్ కంపెనీకి అనుమతినిచ్చినట్లు, రెండు రోజుల్లోగా గేటును తయారు చేసి అందజేస్తారని, తదనంతరం గేటును అమర్చే కార్యం యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని డి.సి.ఎం. డి.కె.శివకుమార్ మీడియా ప్రతినిధులకు తెలిపారు. అపారస్థాయిలో దిగువకు నీరు వదులుతుండడంతో సుమారు 100 టీఎంసీల దాకా భర్తీగా ఉన్న తుంగభద్ర డ్యాం సగానికి సగం ఖాళీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. 60 టీఎంసీల మేరకు నీరు వదిలితేగానీ 19వ క్రస్ట్ గేటు ఏర్పాటు చేయడం కుదరదని చెప్పారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు తాగు, సాగునీరు అందిస్తున్న తుంగభద్ర డ్యాం క్రస్ట్ గేట్ తెగడంతో మూడు రాష్ట్రాలకు చెందిన రైతులు ఆందోళన చెందుతుండడం బాధగా ఉందని తెలిపిన డి.సి.ఎం., ఈసారి ఒక పంటకు నీరు అందించడం జరుగుతుందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. కొప్పళ, రాయచూరు, బళ్లారి జిల్లాల్లో సుమారు 12 లక్షల హెక్టార్ల ఆయకట్టు ప్రాంతానికి తుంగభద్ర నీరు అందుతుందని తెలిపిన డి.సి.ఎం. శివకుమార్, తుంగభద్ర జలాశయం నిర్మించి దాదాపు 70 సంవత్సరాలు గడిచిందని, ఇటువంటి ప్రమాదాలు జరగడం సహజమేనని చెప్పారు. ఘటనకు సంబంధించి తాను అధికారులెవరినీ తప్పు పట్టలేనని, దేశ సంపదను కాపాడాల్సిన సమయం ఇది అని, యుద్ధ ప్రాతిపదికన గేటును నిర్మించే కార్యం జరుగుతుందన్నారు. అవసరమైతే ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సాంకేతిక నిపుణుల సహకారం తీసుకుంటామన్నారు. ఇప్పటికే సాంకేతిక బృందం తుంగభద్ర డ్యాంకు చేరుకుని 19వ క్రస్ట్ గేటు వద్ద నూతన గేటును నిర్మించే చర్యలు చేపట్టారన్నారు. త్వరితగతిన ఈ కార్యాన్ని పూర్తి చేస్తామని తెలిపిన డి.సి.ఎం. శివకుమార్ ఈనెల 13వ తేదీన తుంగభద్ర డ్యాం భర్తీ అయినందుకు సి.ఎం. సిద్ధరామయ్యతో కలిసి తాను వాయనం పూజ సమర్పించే కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉన్నదని, అయితే జరిగిన ఘటనతో కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు చెప్పారు. కొప్పళ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శివరాజ్‌తంగడిగి, ఎమ్మెల్యేలు కె.రాఘవేంద్రహిట్నాళ్, బసన్నగౌడ తుర్విహాళ్, నారా భరత్‌రెడ్డి, గవియప్ప, టి.బి.బోర్డు ఇంజినీర్లు, మాజీ మంత్రి ఆనంద్‌సింగ్, అమరేగౌడ బయ్యాపుర తదితరులు పాల్గొన్నారు.



ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలిస్తున్న డి.సి.ఎం. డి.కె.శివకుమార్

# ఎడిసిసిలో రూ.కోట్లల్లో స్కాం

- అడుగడుగునా అవినీతి, అక్రమాలు
- ప్రతి పనికీ ఓ రేటు- రుణాల పేరిట అక్రమ వసూళ్లు
- కొన్ని సొసైటీల్లో రూ.కోట్లల్లో గోల్‌మాల్
- అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు శూన్యం





అనంతపురం జిల్లా సహకార బ్యాంకు కార్యాలయం

అనంతపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా సహకార బ్యాంకు (ఎడిసిసి) పరిధిలో ఉన్న పలు సొసైటీల్లో రూ.కోట్లల్లో స్కాం జరిగినట్టు తెలుస్తోంది. రూ.వేలు కాదు... రూ.లక్షలు కాదు... మొత్తంగా రూ.కోట్లల్లో అతి పెద్ద అవినీతి, అక్రమాలు జరినట్టు విశ్వసనీయ సమాచారం. జిల్లా వ్యాప్తంగా ఎడిసిసి పరిధిలో 114 సొసైటీలు ఉన్నాయి. ఈ సొసైటీలలో పరపతి, పరపతియేతర రుణాలు, లావాదేవీలు చేస్తుంటారు. ఈ లావాదేవీలల్లో రూ.కోట్లు చేతులు మారుతున్నాయి. ఆప్కాబ్ నుంచి ఎడిసిసికి కోట్ల రూపాయల్లో నిధులు వస్తాయి. అక్కడ వ్యవసాయ రుణాలను మంజూరు చేస్తారు. మార్టిగేజ్ చేసి రుణాలను ఇస్తారు. ఎక్కువ భాగం మార్టిగేజ్ చేసిన రుణాలను ఇస్తున్నారు. ఇలా రుణాలు మంజూరు చేస్తే ఇచ్చిన రుణంలో 10 శాతం డబ్బు ఆయా సొసైటీ అధికారులకు, పెద్దలకు ఇవ్వాల్సిందే. ఈ 10 శాతం డబ్బును డిపాజిట్ అంటూ నమ్మబలికి ఆయా సొసైటీల పెద్దలు, అధికారులు స్వాహా చేసినట్టు సమాచారం. చివరకు చాలా మంది రుణాలు చెల్లించినా ఆ రుణాలు అలాగే ఉన్నట్టు, చెల్లించలేదనట్టు చూపుతూ రూ.లక్షల్లో అక్రమాలకు పాల్పడినట్టు తెలుస్తోంది. పరపతియేతర రుణాలు, లావాదేవీల పేరుతో చాలా సొసైటీలలో బోగస్ అకౌంట్లను తెరిచి, వారి కుటుంబ సభ్యుల పేర్లతో అకౌంట్లను తెరిచి రూ.లక్షల్లో అవినీతి అక్రమాలకు పాల్పడినట్టు తెలుస్తోంది. ఉదాహారణకు మార్కుఫెడ్ సంస్థ ద్వారా వేరుశనగ విత్తనాలను ఎడిసిసి బ్యాంకు పరిధిలోని సొసైటీల ద్వారా కొనుగోలు చేసినట్టు చూపారు. ఆయా సొసైటీలలో బోగస్ అకౌంట్లను తెరిచి రూ.లక్షలు డ్రా చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ భూమికి కూడా రుణాలు అందజేయడం, చుక్కల భూమి, వివాదస్పద భూములకు కూడా నకిలీ రుణాలు ఇచ్చి రూ.లక్షలు దోచుకుంటున్నట్టు ఆయా ప్రజలు ఆరోపిస్తున్నారు. వాటన్నింటిపైన త్వరలో వార్త దినపత్రికలో ఆధారాలతో సహా, జరిగిన అవినీతి, అక్రమాలపై పలు వరుస కథనాలు రానున్నాయి. ఈ కథనాల్లో ఎడిసిసి బ్యాంకు పరిధిలో, జిల్లా వ్యాప్తంగా ఉన్న సొసైటీలలో జరిగిన రూ.కోట్ల స్కాంపై వివరణాత్మకత కథనాలు ప్రచురితం కానున్నాయి.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుందాం..

**- ఆహ్వాన కర పత్రికలు విడుదలలో యాదవ సంఘం నాయకులు**



యాదవ సంఘం మధ్యలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

**సోమందేపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పాత ఊరిలో వెలసిన కాలమ్మ గుడి ఆవరణంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుందామంటూ మండల యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం యాదవ సంఘం నాయకులు సమావేశమై ఆగస్టు 26న శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడికి పాత ఊరిలో యాదవుల ఆధ్వర్యంలో వెలసినటువంటి కాల అమ్మగుడి ప్రాంతంలో శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక అలంకరణతో, విశేష పూజలు, పంచామృతాలు, ఉపన్యాసాల, సాంస్కృతిక కార్యక్రమాలు, తీర్థ ప్రసాదాలతోపాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించబోతున్నామని అందుకోసం ప్రతి ఒక్క యాదవ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా సాయంత్రం మూడు గంటల నుంచి చిన్న పిల్లల శ్రీకృష్ణ వేషధారణలో ఉత్సవ విగ్రహంలో మంగళ వాయిద్యాలతో డ్రమ్స్, కోలన్న, చెక్కల భజన, తదితర కార్యక్రమాలతో పట్టణ పుర వీధుల గుండా ఊరేగింపు ఉంటుందని తెలిపారు. శ్రీకృష్ణుడి కృపకు ప్రతి ఒక్క భక్తుడు హాజరై కార్యక్రమాలతో పాల్గొని ఆయన కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆహ్వాన పత్రికల విడుదల కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఏటి నారాయణస్వామి, ఏజి శ్రీనివాసులు, జిపి నరసింహులు, జి.మహేష్, మాజీ ఎంపిటిసి ప్రభాకర్, ధనుంజయ, లక్ష్మీకాంత్, శ్రీనివాసులు, రమేష్, ఉపేంద్ర, అంజి, గోపాల్, మైలారి, ఓబులేసు, గణేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు సుడిగాలి పర్యటన

**- వివిధ శుభాకార్యాలయాల్లో బిజీ బిజీ**



రామనపల్లి శుభాకార్యంలో పాల్గొన్న టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. శ్రావణ మాసం కావడంతో వివాహాలు, నామకరణాలు, గృహ ప్రవేశాలు, పుట్టెంటుకలు లాంటి కార్యక్రమాల్లో ఉదయం 6 నుంచి రాత్రి 12 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అగళి మండలంలో గాడి తిప్పన్న తమ్ముడు దేవరాజు వివాహ కార్యక్రమానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. అదే విధంగా రామనపల్లికి చెందిన కృష్ణప్ప మనవడి పుట్టెంటుకల కార్యక్రమానికి హాజరై రంగనాథస్వామిని దర్శించుకున్నారు. రామాపురంలో శ్రీరామ్ కూతురి సీమంత కార్యక్రమానికి హాజరయ్యారు. ముకడాంపల్లిలో గృహ ప్రవేశానికి హాజరయ్యారు. ఇలా సత్యనారాయణ పూజ, రంగనాథస్వామి పూజ, ఆంజినేయస్వామి పూజలతోపాటు వివాహాలు, గృహ ప్రవేశాలకు నామకరణాలకు హాజరై ఆశీర్వదించారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ లక్ష్మినారాయణ, శ్రీనివాస్ఆచార్, శివప్ప, శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, శివన్న, రమేష్, మండలంలోని నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నూతన సీతారామాంజినేయస్వామి దేవాలయం ప్రారంభం





సీతారామ లక్ష్మణ సమేత ఆంజినేయస్వామి విగ్రహ ప్రతిష్ట, ఆలయగోపురం, ధ్వజస్తంభం, కలశ ప్రతిష్ట

**బెలుగుప్ప, ఆగస్టు 11 ప్రభాతవార్త**

శ్రీ సీతా, లక్ష్మణ, ఆంజినేయ సమేత శ్రీ రామచంద్ర పరబ్రహ్మణే, ఆలయ గోపుర, ధ్వజస్తంభం, శ్రీ ఆంజినేయస్వామి కలశ ప్రతిష్ట రమణేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజినేయస్వామి ఆలయంలో ఐదు రోజులపాటు వేద పండితులు శ్రీరంగం సరన్ మోహన్ గురుజీ (కేరళ) వారిచే వాస్తు పూజ, వాస్తు బెలి, పంచశుద్ధి, ప్రాసాద శుద్ధి, అష్టద్రవ్య గణపతి హోమం, మహా మృత్యుంజయ హోమం, త్రికాలభగవది పూజ, బింబ శుద్ధి, క్షేత్ర శుద్ధి, ధ్వజశుద్ధి, గాయత్రి హోమం, మహా సుదర్శన హోమం, జీవ ఆవాహనం, బ్రహ్మకలశ పూజ, ప్రాణ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, జీవ కళా ప్రతిష్ట, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ ముండ్లూరు గోవర్ధన్, వరలక్ష్మి ఆధ్వర్యంలోఓ నిర్వహించారు. లోక క శ్యాణమహోత్సవం స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శ్రీ శాలివాహన శక 1946 క్రోధినామ సంవత్సరం రశావణమాస శుద్ధ పంచమి బుధవారం నుంచి శ్రావణ శుద్ధి సప్తమిస్వాతి నక్షత్ర యుక్త ఆదివారం వరకు పైన తెలుపబడిన కార్యక్రమాలు శ్రీ ఆంజినేయస్వామి ఆలయంలో నిర్వహించారు. అలాగే నూతనంగా నిర్మించిన సీతారామ ఆలయమును ఆదివారం ప్రారంభించి అలాగే విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలోభక్తులు పాల్గొని స్వామివారి కార్యక్రమాలను తిలకించారు. వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సిఐగా బాధ్యతలు స్వీకరించిన బి. శేఖర్

**గోరంట్ల, ప్రభాతవార్త, ఆగస్టు 11**



అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐగా బోయ శేఖర్ ఆదివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ సుబ్బరాయుడని విఆర్‌కు పంపడంతో ఆ స్థానంలో బోయ శేఖర్ ను నియమించారు. ఈ సందర్భంగా సిఐ విలేకరులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యపరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. అలాగే బాధ్యతలు చేపట్టిన సీఐ కు స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## 48 గంటల్లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**- I కారు, రెండు ఎల్ఈడి టివి, బ్యాటరీలు స్వాధీనం**



దొంగలించిన సొమ్ముతో డీఎస్‌పి

**గోరంట్ల, ప్రభాతవార్త, ఆగస్టు 11**

గోరంట్ల మండలంలోని 44వ జాయతి రహదారి సమీపంలో గల మిషన్ తాండా వద్ద వున్న కుబేరహిల్స్ వసతి హోటల్‌లో జరిగిన చోరీ కేసులు పెనుకొండ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు ఛేదించి రూ.15లక్షలు విలువచేసే కియా కారెన్స్ ఎస్‌యువి, రూ.80వేలు విలువచేసే రెండు ఎల్ఈడి టీవీలు, రెండు ఇవ్వేటర్లు, మూడు బ్యాటరీలు స్వాధీనం చేసుకున్నారు. చిలమత్తూరు మండలం శెట్టిపల్లి గ్రామం వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా దొంగలించిన కియాకారులో వస్తున్న వడ్డె రమేష్ అనే నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబందించిన స్థానిక పోలీస్ స్టేషన్‌లో పెనుకొండ డీఎస్‌పి శ్రీనివాసులు విలేకరుల సమావేశం ఏరా ్పటు చేశారు. గోరంట్ల మండలం మిషన్ తాండా సమీపంల కుబేరహిల్స్ రిసార్ట్సుకు సంబంధించిన హ్యాంగ్ గాంగ్ హాలిడే హోటల్ వుంది. ఇందులో ఈ నెల 8న హోటల్ ముందు వున్న కారు అదృశ్యమయింది. కారు యజమానులు గాలించిన ఫలితం లేకపోవడంతో ఈ నెల 10 గోరంట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా ఎసీప రత్న ఆదేశాల మేరకు డీఎస్‌పి ఆధ్వర్యంలో పెనుకొండ సిఐ యుగంధర్,ఎస్ఐ రాజేష్, కియా స్టేషన్ ఎస్ఐ రంగడులతోపాటు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఇందులో భాగంగా చిలమత్తూరు మండలం శెట్టిపల్లి వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా దొంగలించిన కారులో ఎల్ఇడి టీవీలు, ఇన్వెటర్‌లు వుండగా స్వాధీనం చేసుకొని మండలలోని బూదిలి పంచాయతి రామన్నపల్లికు చెందిన వడ్డె రమేష్‌ను అరెస్టు చేశారు. నిందితుడు రమేష్, 2018 నుండి కుబేర హిల్స్‌లో హ్యాంగ్ గాంగ్ హోటల్‌లో డ్రైవర్‌గాపనిచేస్తున్నాడు. కర్నాటకలోని బెంగళూరు సమీపంలని దేవనహళ్ళి విమానాశ్రయం వద్ద ఈ హోటల్ బ్రాంచి వుంది. ఇదిలావుండగా నాలుగు నెలల క్రితం కొరియన్‌లకు చెందిన కొన్ని వస్తువులు దొంగలించిన రమేష్ నాలుగు రోజులు విదులకుండా వున్నాడు. దీంతో అతన్ని విధుల నుంచి తొలగించారు. హోటల్ గురించి పూర్తి అవగాహన వున్న రమేష్ మే 13న కియా కరెన్స్ కారు అద్దా లు పగలకొట్టాడు. అనంతరం జూన్ 20 రాత్రి హోటల్‌లో చొరవడి రెండు ఎల్ఈడి టీవీలు, రెండు ఇన్‌వైటర్లు, మూడు బ్యాటరీలు దొంగలించాడు. దీని పై గోరంట్ల స్టేషన్‌లో కేసు న మోదు అయినా నిందితుడు జాడ తెలియలేదన్నారు. అయితే ఆగస్టు 8 కియా కరెన్స్ కారు దొంగలించడంతో పోలీసులు రంగంలోకి దిగి ఛేదించినట్లు డిఎస్‌పీ వివరించారు. కేసు ఛేదించడంపై జిల్లా ఎస్‌పి తనతోపాటు సిఐ యుగంధర్, ఎస్ఐ రాజేష్, రంగడులను అభినందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌సి రామానాయక్, ఆదినారాయణ సిబ్బంది గంగాదర్ దస్తగిరి వెంకటేష్, వసంతనాయక్‌ను డీఎస్‌పి అభినందించారు.

## నేడు ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సిలు వక్కరైతులతో ముఖాముఖి



మాట్లాడుతున్న నాయకులు

**అమరాపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలోని వక్క రైతులతో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మడకశిర నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ముఖాముఖి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గణేష్, టిడిపి సీనియర్ నాయకుడు మాజీ సర్పంచు విశ్వేశ్వర, నాగోనపల్లి మంజునాథ్, మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అమరాపురంలో వక్క మార్కెట్, ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటుకు అధికారులు స్థల పరిశీలన చేపట్టినందున రైతుల ద్వారా సూచనలు, సలహాలు స్వీకరించడానికి మడకశిరలో ఈ ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అధిక సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వక్క రైతులు శివలింగప్ప, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్‌సి



శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్‌సి

**అమరాపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలోని టిటిడి కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన అమరాపురం మాజీ ఎంపిపి కృష్ణమూర్తి కుమారుని వివాహానికి మాజీ ఎంఎల్‌సి, తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ముఖ్యఅతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ గణేష్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు రఘు, నాగోనపల్లి మంజునాథ్, టిడిపి నాయకులు కెంకెర తమ్మరాయప్ప, మంజునాథ్, బంగారుపాళ్యం తిప్పేస్వామి, చన్నప్ప, నాగరాజు, శ్రీనివాస్, రవి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి, ఆగస్టు 11, ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాలలో మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. అమడగూరు మండలం చినగానిపల్లికి చెందిన ఆంధ్ర ప్రదేశ్ వడ్డెరఫెడరేషన్ మాజీ స్టేట్ డైరెక్టర్ కీ॥శే॥ ఇ.సి.వెంకటేష్ కుమార్తె ఇ.తేజస్విని వివాహ మహోత్సవంపాల్గొన్ని నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే పుట్టపర్తి రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన మురారి లక్ష్మినారాయణ కొడుకు మురారి సురేష్, లావణ్యల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను పల్లె ఆశీర్వదించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధజలోని ప్రభుత్వ పాఠశాలలో టిడిపి కార్యకర్త శంకర్ సోదరుడి కుమారుడు సోము, అమృత పెళ్ళి వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గోపేపల్లికి చెందిన పంచాయతీ కార్యదర్శి విశ్వనాథ్‌రెడ్డిని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించడం జరిగింది. విశ్వనాథ్ రెడ్డి మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలని పల్లె ఆకాంక్షించారు.

## పర్యవరణ పరిరక్షణలో యువతకు శిక్షణ..

**- కల్పవల్లి సొసైటీ సీఈఓ చిరంజీవి**



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాతావరణంలో జరుగుతున్న మార్పులు వాటి ప్రభావ ఫలితాలు గురించి ఆదివారం చెన్నేకొత్తపల్లి, రొద్దం, రామగిరి మండలాల్లోని యువతకు, కల్పవల్లి సొసైటీ ఈసీఓ చిరంజీవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ చిరంజీవి మాట్లాడుతూ.. టింబక్టు కలెక్టివ్ సంస్థ సహకారంతో 1992 నుంచి, కల్పవల్లి అడవి సంరక్షణ పర్యావరణాన్ని, మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, సంస్థ ఏ విధంగా కాపాడుకుటుందని, వాటి వల్ల జీవకోటికి ఏ విధంగా ఉపయోగపడుతుందని యువతకు వివరించామన్నారు. అలాగే స్థానిక వన సంరక్షణ కమిటీలు చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, వీటిలో యువత పాత్ర ఎంత అవసరము అని తెలియజేశారు. యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు వెంకటరమణప్ప, కోఆర్డినేటర్ రవి, డైరెక్టర్లు అలాగే కల్పవల్లి సిబ్బంది, బాల మురళీ ఆదినారాయణ, ముఖేష్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖద్వార స్థాపన

**- లక్ష్మి నరసింహస్వామి ఆలయ అధ్యక్షురాలు జయశ్రీ**



ముఖ ద్వార స్థాపన చేస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త**

పట్టణంలోని సిద్దయ్య గుట్టలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో ఆలయ ముఖ ద్వార స్థాపన వేదమంత్రాలు మంగళవాయిద్యాలు నడుమ సాంప్రదాయ పద్ధతిలో అధ్యక్షులు నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షురాలు జయశ్రీ తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామివారికి పవిత్రమైన జన్మనక్షత్రం ఆదివారం కావడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, గర్భగుడికి ముఖ ద్వారాన్ని సాంప్రదాయ పద్ధతలో భక్తాదులు, అర్చకులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహులు, గడ్డం పార్థసారధి, పుట్లూరు నరసింహులు, అంబటి అవినాష్, డిజైనర్ నాగరాజు, ఇంజినీర్ లోకేష్, భజన, భక్త మండలి శిష్య బృందం, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి

**ధర్మవరం రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త**



ఆర్.మల్లికార్జున (ఫైల్ ఫోటో)

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆర్.మల్లికార్జున (48) ఔట్‌సోర్సింగ్ఉద్యోగిగా పని చేస్తు ఈ నెల 4వ తేదిన ఎర్రగుంట వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో స్థానికులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. అక్కడ చికిత్సలు పొంది తిరిగి బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందారు. మృతునికి భార్యతోపాటు ఇతర పిల్లలు కూడా కలరు. సమాచారం తెలుసుకున్న మున్సిపల్ విభాగం శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్యాంసన్, కేశవ, తొటి వర్కర్లు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## రెండు కార్లు ఢీ

**- ఒకరు మృతి - ముగ్గురికి గాయాలు**



ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన కార్లు





కారులో ఇరుక్కున్న వ్యక్తి, మృతి చెందిన మధు

**చిలమత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త**

దేమకేతేపల్లి బైపాస్ రోడ్డులోని శ్రీచౌడేశ్వరిదేవాలయం సమీపంలో ఆదివారం రెండు కార్లు ఢీ కొన్న సంఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి సంఘటనా స్థలంలోనే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదం శబ్దం విన్న దేమకేతేపల్లి గ్రామస్తులు కారులో ఇరుక్కున్న వారిని బయటకు తీసేందుకు హుటాహుటిన జెసిబి రప్పించి తీవ్ర ప్రయత్నం చేసి బయటకు తీశారు. క్షతగాత్రులను 108 వాహనంతో పాటు బిసలమానేపల్లి టోల్ అంబులెన్స్‌లో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న హెడ్‌కానిస్టేబుల్ నాయక్ మృతుడు, క్షతగాత్రుల వివరాలు సేకరించారు. మృతి చెందిన వ్యక్తి మధు అని అతను కర్ణాటక కోలార్ జిల్లా శ్రీనివాసపురం ప్రభుత్వాసుపత్రిలో ఆక్సిజన్ టెక్నీషియన్‌గా పనిచేస్తుండేవాడని అతని ఐడి కార్డు ద్వారా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి గురైన వ్యక్తుల ప్రాణాలను సంరక్షించే విషయంలో దేమకేతేపల్లి గ్రామవాసులు సహాయక చర్యలు చేపట్టి మానవత్వాన్ని చూపారు.

## కన్నుల పండువగా లంకాదహన మహోత్సవం

**- భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి కార్యక్రమాలు**



ధ్వజా అవరోహణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

హోమ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



**ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త**

ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభమైన నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో వెలసిన ఉండబండ వీరభద్రస్వామి బ్రహ్మోత్స వాలు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం శ్రావణ సప్తమి ఆదివారంతో వైభవంగా ముగిసాయి. వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవార్లకు ఉదయం విశేష అభిషేకాలు, పూజలు కొనసాగాయి. రాత్రి లంకాదహన కార్యక్రమం జరుగగా బాణాసంచాను పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఉదయం జయాది హోమాలు, అష్టబలి, పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, సేవా దాతలు గడేకల్లుకు చెందిన ఇసరా రాజన్న, శారధ, విజయ్, అజయ్ కుటుంబం పాల్గొంది.

## తుంగభద్ర జలాశయం నుండి నీటి వృధాను అరికట్టండి



విలేఖరులతో మాట్లాడుతున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున

**ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త**

కర్నాటకలోని ఉమ్మడి ప్రాజెక్టు తుంగభద్ర జలాశయం 19వ గేటు కొట్టుకుపోవడం దురదృష్టకరమైన ఘటనని ఇరు రాష్ట్రాలు యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టి నీటి వృధాను అరికట్టాలని సీపీఐ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున కోరారు. ఆదివారం ఆయన పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్‌తో కలిసి మాట్లాడారు. నిత్యం కరువు కాటకాలకు గురయ్యే అనంతపురం, కర్నూల్ జిల్లాలకు సాగు, తాగునీటిని అందిస్తున్న తుంగభద్ర జలాశయం గేటు కొట్టుకుపోవడం దిగ్భ్రాంతికి గురిచేసిందని దీని కారణంగా జలాశయానికి ఎలాంటి నష్టం జరుగకుండా చూడాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయికి వెళ్లి నిపుణులతో చర్చించి మరమ్మతులు చేపడుతూనే మిగిలిన గేట్ల భద్రతపై సమీక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టి జలాశయంలోని నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## కోట్లు ఖర్చు చేసి స్టేషన్ నిర్మించారు ..కనీస వసతులు మరిచారు






బుకింగ్ కౌంటర్ వద్ద ప్రయాణీకుల రద్దీ

**గుత్తి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

రైల్వేబోర్డుకు ఆదాయాన్ని పెంపొందించేవిధంగా అధికారులు గుత్తి రైల్వే జంక్షన్ మీదుగా నూతనంగా బైపాస్ రైల్వేలైన్ ఏర్పాటు చేయతలపెట్టి అందులో భాగంగా పట్టణ శివారు ప్రాంతంలో ప్యాపిలి రైల్వేగేటు వద్ద నూతన రైల్వే హాల్టింగ్ స్టేషన్‌ను నిర్మించారు. గుత్తి ఫోర్టు రైల్వేస్టేషన్ నిర్మాణానికి కోట్లాది రూపాయలను వెచ్చించారు. ప్రతి నిత్యం ధర్మవరం నుండి మచిలీపట్నం వెళ్లే రైలు మాత్రం ఆ స్టేషన్‌లో ఆగుతుంది. నవ్యాంధ్రప్రదేశ్‌కు విజయవాడ రాజధాని కావడంతో ఆ రైలుకు విపరీత డిమాండ్ నెలకొంది. పెద్దసంఖ్యలో ప్రయాణీకులు ఆ రైలు నుండి రాకపోకలు సాగిస్తుంటారు. యర్రగుంట్ల, ప్రొద్దుటూరు, మార్కాపురం, నరసరావుపేట, విజయవాడ వెళ్లేందుకు ప్రయాణీకులు పెద్దసంఖ్యలో ఇక్కడి నుండి వెళుతుంటారు. 50 కోట్ల రూపాయలు వ్యయం చేసి స్టేషన్ నిర్మించినప్పటికి ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఎండ వుంటే ఎండవేడిమికి భరించాల్సిందే, వర్షం వస్తే తడవాల్సిందే. కనీసం షెల్టర్ లేకపోవడంతో ప్రయాణీకుల అవస్తలు వర్ణనాతీతంగా మారాయి. కనీసం నిలవడానికి నీడలేని దుస్థితి నెలకొంది. నిత్యం ప్రయాణీకుల రద్దీతో ఆదాయం లభించే ఈ స్టేషన్‌లో షెల్టర్లను ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా చోరీలను నివారించేందుకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రజల అభిప్రాయం మేరకు గుత్తిఫోర్టు రైల్వేస్టేషన్ ఏర్పాటు చేసినప్పటికి ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వారు పేర్కొంటున్నారు. అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం కొండవీడు ఎక్స్‌ప్రెస్‌తో పాటు మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## అగ్గిపెట్టె కోసం వృద్ధునిపై దాడి

**గుత్తి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

మద్యం మత్తులో వున్న యువకులు సిగరెట్ తాగేందుకు ఓ వృద్ధున్ని అగ్గిపెట్టె అడుగగా అతను నిరాకరించడంతో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. వివరాలు ఇలా వున్నాయి. పట్టణ శివారులోని అనంతపురం రోడ్డులో వున్న ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద గుత్తి అనంతపురంకు చెందిన రామాంజినేయులు అనే వృద్ధుడు అక్కడ వుండగా ఆ ఆ సమయంలో ఊబిచెర్లకు చెందిన వెంకటేష్, మల్లికార్జున, వన్నెదొడ్డికి చెందిన శ్రీకుమార్‌లు ఆటోలో అటువైపుగా వచ్చి వృద్ధున్ని అగ్గిపెట్టె అడిగారు. అతను లేదని చెప్పడంతో వాగ్వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో సదరు యువకులు అతనిపై దాడకి పాల్పడ్డారు. గాయపడిన బాధితున్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



వృద్ధుడు గాయపడిన దృశ్యం

# తుంగభద్ర జలాశయం గేటు కొట్టుకుపోవడం బాధాకరం, దురదృష్టకరం

**- నీటి వృధాను అరికట్టడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి - వృధాగా పోతున్న నీటిని చూసి రైతుల కళ్లల్లో నీళ్లు వస్తున్నాయి - మాటల్లో కాకుండా ఏపీ మంత్రులు క్షేత్రస్థాయికి వెళ్లి చర్యలు చేపట్టాలి**

**- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త

కర్నాటక రాష్ట్రం హాస్పేట్‌వద్దగల తుంగభద్ర జలాశయం గేటు కొట్టుకు పోవడం బాధాకరం, దురదృష్టకరమైన ఘటనని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన తన నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. తుంగభద్ర బోర్డుకు ఎంతో మంచి పేరు ఉందని అంతరాష్ట్ర ప్రాజెక్టుల్లో తుంగభద్ర సమర్థవం తమైన నిర్వహణ ఉన్న ప్రాజెక్టుగా గుర్తింపు ఉందన్నారు. ప్రాధాన్యత కల్గిన ఈ సమయంలో గేటు కొట్టుకుపోవడం బాధాకరమని జలాశయం నుండి 2.5 లక్షల క్యూసెక్కుల మేర నీరు కిందకు నదిలోకి వృధాగా పోతున్న విషయాన్ని తెలుసుకున్న అనంతపురం జిల్లా రైతులు కనీళ్ల పెట్టుకుం టున్నారన్నారు. ఈ ఏడాది అనంతపురం జిల్లాలో ఖరీఫ్ పంట కాలంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని సాధారణ సాగు విస్తీర్ణంలో 20 నుంచి 30శాతం మించి పంటలు సాగు కాలేదన్నారు. ఇతర రాష్ట్రాల్లో అంతో ఇంతో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర జలాశయం, శ్రీశైలం జలాశయాల్లోకి నీరు చేరి హెచ్ఎల్ఎసీ, హంద్రీనీవాలకు నీరు రావడం జరిగిందన్నారు. రైతులం దరూ పంటలు పెట్టుకోడానికి సిద్దమవు తున్న తరుణంలో గేటు కొట్టుకు పోవడం, వృధాగా నీరు నదిలోకి వదలాల్సి రావడం చిన్న విషయం కాదన్నా రు. జలాశయం గేటు కొట్టుకుపోవడంవల్ల నీళ్లన్ని బయటకు వదిలేసే పరిస్థితులు వచ్చాయని నీళ్లన్నీ బయటకు వదిలేస్తేతప్ప గేటు కొట్టుకుపోయిన ప్రదేశంలో మరమ్మతులు పూర్తీ చేసే పరిస్థితులు కనబడటంలేదన్నారు. యుద్ధ ప్రాతిపదిక గేటును మార్చే ప్రయత్నం చేయాలని మాటల్లో కంటే చేతల్లో వెంటనే సమర్థవంతమైన నిర్ణయం తీసుకొని గేటు మర మ్మతులు పూర్తీ చేసి భవిష్య త్తులో ఆయకట్టుకు నీరిచ్చే ప్రయత్నం చేయాల న్నారు. గేటు కొట్టుకు పోవడంవల్ల పదుల టీఎంసీల నీళ్ల వృధా గా వదిలే యాల్సి వస్తోం దని భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఏర్పడినా సమర్థవంతంగా ఎదుర్కో వడానికి ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఇది కేంద్రం, ఆంధ్ర, కర్నాటక, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టని గేటు కొట్టుకుపోయి పెద్దఎత్తున నీటి వృధా ఘో రమైన విషయమన్నారు. మాటల్లో కాకుండా రాష్ట్ర మం త్రులు ప్రాజెక్టు వద్దకు వెళ్లి సాంకేతిక నిపుణుల సలహాలు, సూచనల మేరకు మర మ్మతులు చేసి నీటి వృధాను అరికట్టి జలాశయంలో ఉన్న నీటిని కాపాడుకోవాలన్నారు. గేటు కొట్టుకుపోవడానికి కారణాలపై సమగ్ర విచారణ జరుపాలని వై.విశ్వే శ్వరరెడ్డి కోరారు. ఈ సమావేశంలో పార్టీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



మట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

# రాగులపాడు పంప్‌హౌస్‌లో మొదలైన నీటి పంపింగ్..!

**- మూడు మోటార్లతో 908 క్యూసెక్కుల నీరు ఎత్తిపోతలు**

**- కృష్ణమ్మ పరుగులతో కళకళలాడుతున్న హంద్రీనీవా**

ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంవద్దగల 8వ పంప్‌హౌస్‌లో నీటి పంపింగ్‌ను పునరుద్ధరించారు. కర్నూల్ జిల్లాలోని 3వ పంప్‌హౌస్‌వద్ద మెయింటనెన్స్ పనుల చేపట్టిన కారణంగా ఈనెల 9వ తేదీ శుక్రవారం నుండి పంపింగ్ నిలిపివేసిన విషయం తెలిసిందే. పనులు పూర్తీ కావడంతో ఆదివారం ఉదయం రాగులపాడు పంప్‌హౌస్‌లోని మూడు మోటార్లను ఆన్‌చేసి బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి జలాశయాన్ని నింపేందుకుగాను 908.1 క్యూసెక్కుల నీటిని హంద్రీ నీవా కాలువలోకి ఎత్తిపోస్తున్నారు. కర్నూల్ జిల్లాలోని పంప్‌హౌసుల్లో నీటి పంపింగ్, 8వ పంప్‌హౌస్‌కు చేరుతున్న నీటి మట్టాన్ని బట్టి మరిన్ని మోటార్లను ఆన్ చేసే అవకాశం ఉందని సంబంధిత అధికారులు చెబుతు న్నారు. కాగా ఉన్నఫలంగా నీటి పంపింగ్ నిలిచిపోవడంతో అందరిలోనూ ఆందోళన మొదలవ్వగా నీటి విడుదల పున రుద్ధరించారన్న విషయం తెలుసుకొని ప్రధానంగా కాలువ వెంబడి వేలు, లక్షలా ది రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టుకొని కాలువ నీటిని విని యోగించుకొని పంట పెట్టు కోవడానికి సిద్ధమైన రైతులు ఊపిరి పీల్చుకొంటున్నారు.



రాగులపాడువద్దగల 8 పంప్‌హౌస్ నుండి 3 పంపులతో నీటిని ఎత్తిపోస్తున్న దృశ్యం

# అర్బన్, రూరల్ భవనాల మార్పునకు ప్రతిపాదన

**నూతనంగా వేర్వేరుగా కార్యాలయ బోర్డుల ఏర్పాటు - వార్త కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు**

అనంతపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి

**వార్త ప్రభావం**

'అపంత తహశీల్దార్ కా ర్యాలయంలో గందరగోళం' కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. అర్బన్, రూరల్ కార్యాలయాలు ఒకే భవనంలో ఉంటుం డడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వేర్వేరు భవనాలు ఏర్పాటు చేయాలంటూ వార్త దినపత్రికలో ఈ నెల 9వ తేదీన కథనం వెలువడింది. దీనిపై కలెక్టరు, ఆర్డీ వోలు స్పంది ంచారు. శని వారం తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఆర్డీ వో అక్కడి పరిస్థితులను సమీక్షించారు. జిల్లా పరిషత్తు, ఇతర ప్రాంతాలలో ఉన్న భవనాలను పరిశీలించి రూరల్ తహశీల్దార్ కార్యాలయాన్ని మార్చేం దుకు గల సాధ్య సాధాలను పరిశీలించారు. తక్షణమే అనంతపురం అర్బన్ తహశీల్దార్, రూరల్ తహశీల్దార్ కార్యాలయాల వేర్వేరుగా ప్రజలు గుర్తు పట్టే విధంగా బోర్డులను ఏర్పాటు చేశారు. త్వరలో రూరల్ తహశీ ల్దార్ కార్యాలయాన్ని మరో చోటకు మా ర్చేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశిం చారు. త్వరలో అనంతపురం రూరల్ తహశీల్దార్‌గా మోహన్‌కుమార్ బాధ్యతలు స్వీకరించ నున్నట్టు సమాచారం. ఖాళీ గా ఉన్ న ఆర్ఐ పోస్టును కూడా రెగ్యులర్ ఆర్ఐని లేదా, ప్రస్తుతం అర్బన్ ఆర్ఐగా ఉ న్న అధికారిగా నియమించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది.




అనంతపురం తహశీల్దార్ కార్యాలయ భవనం (నాడు)



అనంతపురం అర్బన్ తహశీల్దార్ కార్యాలయం (నేడు)




అనంతపురం తహశీల్దార్ కార్యాలయం (నేడు)

# తుంగభద్ర డ్యాం 19 గేట్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రాడెవలపర్స్ సహాయం అందిస్తాం

**- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**



తుంగభద్ర డ్యాం



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో

తుంగభద్ర డ్యాం 19వ గేటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అవసరమైతే ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ సేవలు అందించడానికి సిద్దంగా ఉన్నామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. ఈ మేరకు డ్యామ్ అధికారులతో మాట్లాడి విషయం తెలిపారు. అనంతపురం, కర్నూలు జిల్లాలో లక్షలాది ఎకరాల్లో మడులు వేసి రాష్ట్రల్లో ప్రధాన ప్రాంతాలకు బియ్యం ఇక్కడ నుంచి సరఫరా చేస్తారని అలాంటి అన్నపూర్ణ దేవి రూపంలో తుంగభద్ర డ్యామ్ నీరు ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాంటి తుంగ భద్ర డ్యామ్ గేట్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ సహాయం చేయడానికి రెడీగా ఉందని అవసరమైతే మా సేవలు ఇవ్వడానికి తాము సిద్దంగా ఉన్నామని డ్యాం అధికారులకు తెలియజేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఎంహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులుగా ఓబుళప్ప



ఎంహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఓబుళప్పను సత్కరించిన దృశ్యం

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో

మాదిగ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యన మల ఓబుళప్ప రాష్ట్ర అధ్య క్షులు పసలూరి ఓబిలేసు నియ మించారు. ఆదివారం స్థానిక ఎంహెచ్‌పిఎస్ కార్యాల యంలో ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షు నితోపాటు పలువురిని ఎన్నుకు న్నారు. స్టీరింగ్ కమిటీ చైర్మన్ పారా వర ప్రసాద్, న్యాయ సలహా దారులు లబ్బే ముత్యాలప్ప, రాష్ట్ర కార్యదర్శి సిబి జగదీష్, జిల్లా యువసేన అధ్య క్షులు జిమ్ము కుళ్లాయప , అనంతపురం అర్బన్ అధ్యక్షులు దొడ్డి ఈశ్వర య్యాలను ఎన్నుకున్నారు. సమావేశంలో పలు తీర్మాణాలు చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను స్వాగతించారు. తక్షణమే రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయాలని తీర్మానం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్, బెస్ట్ అవైర బుల్ పథకం, విదేశీ ఉచిత విద్య కొనసాగించాలని డిమాండ్ చేశారు. తక్షణ మే ఎస్సీ రిజర్వేషన్ నిధులు మంజూరు చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ ఎస్‌పి పోతులయ్య, చిన్న గం గన్న, ఆరమూరు ఎంపిటిసి ఓబిలేసు, పెద్దన్న, జయప్ప తదితరులు పాల్గొన్నారు.

# 117 జీఓ రద్దు తర్వాతనే వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై ముందుకు వెళ్లాలి - ఎపిటిఎఫ్ 1938 నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఓవైపు గుర్తింపు ఉపాధ్యాయ సంఘాలతో టిడిపి ఎమ్మెల్సీల చర్చలు-సమస్య పరిష్కార హామీలు అంటూ మాట్లాడుతూనే మరోకవైపు ఇవేమీ పట్టనట్టు కేవలం ఒక్క మార్పు-స్టేషన్ సీనియారిటీ బదులు క్యాడర్ సీనియారిటీ మార్పు చేసి మిగిలిన సమస్యలుఎటువంటి మార్పు లేకుండా, ఉపాధ్యాయ సంఘ డిమాండ్లను పరిగణలోకి తీసుకోకుండా సిఎస్ఈ అధికారులు వర్క్ అడ్జస్ట్‌మెంట్ రివైజ్ ఆర్డర్లు ఇవ్వడాన్ని ఎపిటిఎఫ్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇచ్చిన హామీ మేరకు 117 జీఓ రద్దు చేసి తర్వాతనే వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై ముందుకు వెళ్లాలని, ప్రాథమిక పాఠశాలలను కాపాడాలని ఎపిటిఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఆర్.శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్టు వై.కాశీపతి వర్ధంతి

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో

సీనియర్ జర్నలిస్టు వై.కాశీపతి 9వ వర్ధంతి సందర్భంగా ఆయనకు సీనియర్ పాత్రికేయులు ఘననివాళులు అర్పించారు. ఆదివారం సాయంకాలం అనంతపురంలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులు హెచ్.అజాద్, పి.నాగరాజు, పార్థసారధిలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలి స్టులు వక్తలు మాట్లాడుతూ.. కాశీపతి సీనియర్ జర్నలిస్టుగా అనంతపురం జిల్లాకు సేవలను గుర్తు చేసుకుని ఆయనను కొనియాడారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రజాప్రతినిధితో గట్టిగా మాట్లాడడంతోపాటు వార్త క థనాల ద్వారా తనదైన శైలిలో స్పందించే వారని వారు అభిప్రాయ పడ్డారు.



జర్నలిస్టులను సన్మానిస్తున్న దృశ్యం

# కదిరి పట్టణ సిఐగా డివి నారాయణరెడ్డి

కదిరి, ఆగస్టు 11 ప్రభాతవార్త

కదిరిపట్టణ సిఐగా డివి నారాయణరెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సిఐల బదిలీలో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ వీఆర్‌కు బదిలీ కాగా అనంతపురం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వహిస్తున్న డివి నారాయణరెడ్డిని కదిరి బదిలీ చేస్తూ డిఐజి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ డివి నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కదిరి పట్టణంలో విధులు నిర్వహించిన అనుభవం ఉందని, మట్కా, గ్యాంబ్లింగ్, గంజాయి తదితర సంఘ విద్రోహ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని కూకటి వేళ్లతో అణచివేస్తామనన్నారు. ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజల సహకారంతో తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకి సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.



పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి

# జిల్లాలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేపట్టి సత్ప్రవర్తనతో జీవించేలా చర్యలు తీసుకోండి

**- పాత నేర పంథాకు స్వస్తి పలకాలని.. లేదంటే చట్టం గట్టిగా పని చ ఏస్తుందని హెచ్చరించండి**

**- జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ**

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేపట్టి సత్ప్రవర్తనతో జీవించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ ఆదేశించారు. పాత నేర పంథాకు స్వస్తి పలకాలని, లేదంటే చట్టం గట్టిగా పని చేస్తుందని హెచ్చరిం చాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈరోజు వివిధ పోలీసుస్టేషన్ల పరిధుల్లో ఉన్న కఠోర హత్యలు, హీనమైన నేరాలకు పాల్పడి ఎ కేటగిరిలో ఉన్న జిల్లాలోని రౌడీ షీటర్లను ఆయా పోలీసు స్టేషన్లకు పిలిపించి సిఐ, ఎస్సైలు కౌన్సిలింగ్ చేపట్టారు. వీరి గత నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, స్థితిగతులపై ఆరా తీశారు. మీరు ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపో తుందనే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. పాత పంథా మళ్లీ పునరావృతమైతే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ రౌడీ షీటర్ కదలికలపై లోతుగా నిఘా వేశామని తెలియజేశారు. హద్దు దాటి అల్లరు , అలజడులకు పాల్పడినా.. చెడు నడతతో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా.. నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేక్షించబోమని గట్టిగా హెచ్చరిం చారు.



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న దృశ్యం

# టిబి డ్యాం అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపం వల్ల డ్యామ్ గేట్లు తెగిపోయాయి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో

కర్ణాటక హొస్పేట్ వద్ద తుంగభద్ర డ్యాం గేటు ఊడిపోయిన నేపథ్యంలో ఏపి నీటి పారుదల శాఖ మంత్రి, ఉన్నతాధికారులు సందర్శించి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున అన్నారు. ఈ మేరకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల తుంగభద్ర డ్యాంకు వరద పోటెత్తింది. దీంతో అధికారులు మొత్తం 33 గేట్లు ఎత్తి నీటిని వదిలారు. శనివారం రాత్రి కర్ణాటకలోని ఆసుపత్రి సమీపంలో ఉన్న తుంగభద్ర డ్యామ్ గేట్లు మూస్తుండగా చైన్ తెగి 19వ గేటు ఊడిపోయిందని అధికారులు వెల్లడించారు. దీంతో 35 వేల క్యూసెక్కుల నీరు దిగువకు పోతోంది. మిగి లిన గేట్లుపైన కూడా అనుమానాలు వస్తున్నటువంటి నేపథ్యంలో వాటి నాణ్య తను కూడా పరిశీలించి తగు చ ర్యలు చేపట్టాలి లేకపోతే తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అసలే కరువు కాటకాలతో అల్లాడుతున్న రాయలసీమ ప్రాంతానికి తుంగభద్ర డ్యాం గేటు కొట్టుకుపోయిన ఘటన గోరు చుట్టుపై రోకలిపోటులా మారింది. తుంగభద్రలో నీళ్లు లేకుంటే రాయ లసీమ ముఖ్యంగా అనంతపురం జిల్లా త్రాగు నీరు, సాగునీరు ఈ ప్రాజెక్టుపైన ఆధారపడి ఉంది. కరువుతో అల్లాడుతుంది. తుంగభద్ర బోర్డు అధికా రులు నిత్యం పర్యవేక్షించాల్సిన అత్యంత ప్రాధాన్యత కలిగిన డ్యామ్ తుంగభద్ర డ్యాం అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల నిర్లక్ష్యం వల్ల ఈ సంవత్సరం అధిక వర్షాలు వస్తాయని శాస్త్ర వేత్తలు చెబుతు న్నందుకు తగ్గ ఏర్పా ట్లు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. ఇది ముమ్మాటికి తుంగభద్ర బోర్డు అధికారులు బాధ్యత వహించాలి అని ఆయన డిమాండ్ చేశారు.

# 117 జీవో తక్షణ రద్దుకై ఉద్యమిస్తాం

**- ఏపిటిఎఫ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ**

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ విచ్చేసి ప్రసంగిస్తూ మొన్న జరిగిన శాసన మండలి సమావేశంలో కూడా విద్యా రంగాన్ని విచ్ఛిన్నం చేస్తూ తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న జీవో నెంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలని ప్రాతినిధ్యం చేశానని ప్రభుత్వం తక్షణమే ఈ జీవోను కనుక రద్దు చేయకపోతే ఇది గ్రామీణ విద్యా రంగం పట్ల ఇప్పటికే ఎంతో తీరని నష్టం కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డి.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఎస్‌సి.రాజుద్దీన్, జిల్లా గౌరవ సలహాదారు బి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బి.బొమ్మయ్య, సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి చెన్న కేశవ, రాష్ట్ర కౌన్సిలర్లు, రమణ, సర్దార్ వలి, ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప, జిల్లా నాయకులు రామకృష్ణ, చిదంబరెడ్డి, రామ్మోహన్, సంగప్ప, శ్రీనివాసులు తిప్పేస్వామి, ఖలీ ముల్లా తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ

# ఎంహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులుగా ఓబులప్ప

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

మాదిగ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యనమల ఓబుళప్ప రాష్ట్ర అధ్యక్షులు పసలూరి ఓబిలేసు నియమించారు. ఆదివారం స్థానిక ఎంహెచ్ పిఎస్ కార్యాలయంలో ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునితోపాటు పలువురి ఎను న్నకున్నారు. స్టీరింగ్ కమిటీ చైర్మన్ పారా వరప్రసాద్, న్యాయ సలహాదారులు లబ్బే ముత్యా లప్ప, రాష్ట్ర కార్యదర్శి సిబి జగదీష్, జిల్లా యువసేన అధ్యక్షులు జిమ్ము కుళ్లాయప , అనంతపురం అర్బన్ అధ్యక్షులు దొడ్డి ఈశ్వరయ్యాలను ఎన్ను కున్నా రు. సమావేశంలో పలు తీర్మాణాలు చేశారు.

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకర ణను స్వాగతించారు. తక్షణమే రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయాలని తీర్మానం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్, బెస్ట్ అవైలబుల్ పథకం, విదేశీ ఉ చిత విద్య కొనసాగించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఎస్సీ కార్పోరేషన్ నిధులు మంజూరు చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా ఇన్‌చార్జ్ ఎస్‌పి పోతులయ్య, చిన్న గంగన్న, ఆరమూరు ఎంపి టిసి ఓబిలేసు, పెద్దన్న, జయ ప్ప తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన దృశ్యం

# రెండవ రోజు ఉత్సాహంగా సాగిన టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్

కదిరి, ఆగస్టు 11 ప్రభాతవార్త

స్థానిక కదిరి, ఎస్‌టిఎస్ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో ఫ్రెండ్లీ టీచర్ స్ క్రికె ట్ టోర్నమె ంట్ గోరంట్ల మండల విద్యా శాఖ అధికారి జాన్ రెడ్డప్ప ము ఖ్య అతిథిగా విచ్చేసి ప్రారం భించారు. ఆదివారం ఉదయం జరిగిన మొదటి మ్యాచ్‌లో గోర ంట్ల జట్టుపై కదిరి జట్టు విజ యం సాధించింది. మాన్ ఆఫ్ ది మ్యాచ్ అనిల్ ఎంపిక అయ్యాడు. రెండవ మ్యాచ్ తనకల్లు-2పై ఎన్‌పి కుంట జట్టు గెలుపొందింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సందీప్ ఎంపికయ్యారు. మూడవ మ్యాచ్ ఆమడగురు జట్టుపై నల్లమడ జట్టు విజయం సాధిం చింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా సంతోష్ ఎంపికయ్యారు. వీరికి మెమొంటోలను సీనియర్ క్రికెటర్లు హరి ప్రసాద్ రెడ్డి ఆజం బాషా నిర్వాహకులు అశ్వర్థనారాయణ, గోపాల్, శివరామకృష్ణ, మనో హర, నాగేంద్ర, రుద్రమరె డ్డి, అందజేశారు. ఆరు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గెలుపొందిన క్రీడాకారులకు మెమొంట్ అందజేస్తున్న మండల విద్యాధికారి

# ఎన్జీఓ సంఘ భవనంలో సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం : ఫోర్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఉపాధ్యాయ భవన్‌లో నేడు ఫోర్టో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, రాష్ట్ర ముఖ్య సలహాదారులు గాండ్లపల్లి శివానందరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.పెద్దన్న తదితరులు మాట్లాడుతూ.. విజయవాడలో వైసీపీతో అంటకాగి, ఉద్యో గ ఉపాధ్యాయులకు తీవ్ర అర్థం కలిగించిన ఎన్జీఓ కార్యాలయంలో ఉపాధ్యా య, అధ్యాపక సమావేశం ఏర్పాటు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ బహిష్క రించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌టిఏ ఆదిశేషయ్య, బిసిటియు కిష్టప్ప, జియుఎస్ రవీంద్రనాయక్, జిల్లా ఫోర్టో చైర్మన్ ఎం.లక్ష్మీ నారాయణ, సెక్రెటరీ జనరల్ జి.వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫోర్టో నేతలు

# ఎస్సీ జనసంఘం నూతన కమిటీ ఎంపిక

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా అధ్యక్షులుగా కలుగోడు మనోజ్‌కుమార్ ఎంపిక చేసిన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానపల్లి కుళ్లాయప్ప ఈ సందర్భంగా ఎస్సీ జనసంఘం ఎప్పుడూ సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, చిరంజీవి, నాగరాజు, వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జనసంఘం నూతన కమిటీ సభ్యులు

# నాగేంద్ర మృతదేహానికి నివాళులు అర్పించిన వీరాంజినేయులు



నాగేంద్ర మృతదేహానికి నివా ళులు అర్పిస్తున్న వీరాంజినేయులు



ఉద్దాల నారాయణస్వామితో మాట్లాడుతున్న వీరాంజి

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు ఉద్దాల నారాయణస్వామి కుమారుడు ఉద్దాల నాగేంద్ర అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు వీరాంజినేయులు ఆదివారం నాగేంద్ర మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు. ఆయన వెంట దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, బెస్త వెంకట నారాయణ, రామాంజినేయులు, అబ్దుల్, లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రెండో ఆదివారం రెడ్డి వివాహ పరిచయ వేదిక

**- రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు రొద్దం సురేష్‌రెడ్డి**



మాట్లాడుతున్న రెడ్డి జనసంఘం నేతలు

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త

ప్రతి నెలలో రెండో ఆదివారం రెడ్డి వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు రెడ్డి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 10:30 -1:00 గంట ల వరకు జిల్లాలోని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అమ్మాయిల తల్లిదం డ్రులు, అబ్బాయిల తల్లిదండ్రులు పాల్గొన్నారని, 41 మంది రావడం తమకు సంతోషంగా ఉందని ఈ కార్యక్రమాన్ని ప్రతి రెడ్డి కులస్తులందరూ వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు లు దుబ్బా కిషోర్‌రెడ్డి, చిన్నారెడ్డి, చంద్రమౌళి రెడ్డి, తోపుదుర్తి రామకృష్ణరెడ్డి, నాగరత్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ టౌన్ సిఐ శాంతిలాల్‌కు శుభాకాంక్షలు తెలిపిన 42వ టిడిపి డివిజన్ ఇన్‌చార్జ్ వి.శ్రీనివాసరెడ్డి

అనంతపురం అర్బన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

అనంతపురం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు సిఐగా నియమి తులైన శాంతి లాల్ పోలీస్ ఉన్నతాధికారిని 42వ టిడిపి ఇన్‌చార్జ వి.శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం 3 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ శాంతిలాల్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. 42వ డివిజన్ యూనిట్ ఇన్‌చార్జ్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బూత్ ఇన్‌చార్జ్‌లైన రామాంజినేయులు, మెడికల్ బాబా, శ్రీనివాసులు, డిఎం.బాషా, సురేష్, తమ పరిధిలో ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా సిఐ శాంతి లాల్‌ని కోరారు.



సిఐని సన్మానిస్తున్న టిడిపి నేతలు